# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 62 | వరంగల్ | ఆదివారం, 16 నవంబర్ 2025 | పేజీలు : 03



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







## బకాయిదారులను వదిలిపెట్టం

■ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పాలకుర్తి సోమేశ్వరాలయంలో కాంట్రాక్టర్లు బకాయిలు వదిలి పెట్టమని, నోటీసులు ఇచ్చి వసూలు చేస్తామని దేవస్థానం ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవాలయంలో అన్ని నిబంధన ప్రకారమే జరుగుతున్నాయని, బకాయిదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు మరొక్కసారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తామన్నారు. కేసు నమోదు అయ్యాక కోర్టు ద్వారానైనా బకాయిలు వసూలు చేస్తామని, ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని చెప్పారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్‌తోనే నవభారత నిర్మాణం

■ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

■ దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర

**పాలకుర్తి వాణి, జనగామ :** నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఐక్యత పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, గోపీరామ్, హుస్సేన్, మేర భారత్ జనగామ వాలంటీర్ హరీష్ , నామినేటెడ్ సభ్యులు రమేష్ అంజిరెడ్డి, శశిదర్ రెడ్డి, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి వాలంటీర్లు, నామినేటెడ్ సభ్యులు శశిధర్ రెడ్డి, అంజిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ

### సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ విస్తరణ ప్రాజెక్టుపై సేకరణ

పాలకుర్తి వాణి, జనగామ: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన ఉప్పుగల్ గ్రామం జాఫర్‌గఢ్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జనగాం జిల్లాలో ఉన్నా సుస్ట్రో స్పెషాలిటీ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు సంబందించిన ప్రజాభిప్రాయ సేకరణ శనివారం రోజున పరిశ్రమ అవరణలో చేపట్టారు. ప్రస్తుత యూనిట్ లో ప్రతిపాదించిన సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ విస్తరణ ప్రాజెక్టుపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలు సేకరించారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఆడియో, వీడియో, వ్రాతపూర్వకంగా వచ్చిన సూచనలతో పాటు భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ, వాతావరణ



పరివర్తన మంత్రిత్వశాఖకు తదుపరి చర్యలు తీసుకోవడానికి పంపిస్తామని ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ ఆఫీస్ వరంగల్ తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, ఆర్డీవో వెంకన్న, ఇన్చార్జి తాసిల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ భాస్కర్ చెల్లి మానస వివాహ మహోత్సవం జరిగింది. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, యాకాంతరావు, కుస భాస్కర్, నల్ల మాస రమేష్, గోనే అశోక్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (స్థానిక బస్టాండ్ ఎదురు) లో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. నేడు డాక్టర్ నరేష్, డాక్టర్ హరిత పర్యవేక్షణలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్, బిపి స్క్రీనింగ్ నిర్వహించనున్నారు. మధుమేహ నిర్ధారణకు సంబంధించి ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడానికి నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమానికి పాలకుర్తి ప్రాంత ప్రజలు సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్లబ్ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, దేవసాని కృపాకర్, పబ్బా సంతోష్ తెలిపారు.

## ఓం సార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో..

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** 16న ఆదివారం ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మాచర్ల భిక్షపతి పాలకుర్తిలోని ఓం సార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులో ఉండనున్నారు. 22 సంవత్సరాల అనుభవం కలిగిన షుగర్ వ్యాది నిపుణులు స్థానిక వైద్యశాలలో అందుబాటులో ఉంటారని శనివారం యాజమాన్యం తెలిపింది. ముందస్తు అపాయింట్‌మెంట్ సిఫార్సు కోసం 7981099154, 8374931595 ఈ నంబర్లను సంప్రదించగలరు.






## పెయింటర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన తోటి పెయింటర్ గాయల సతీష్ ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి పాలకుర్తి మండల పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మండల అధ్యక్షులు ఇరుగు అశోక్, మండల కోశాధికారి గ్యార సురేష్, మండల ప్రచారణ కర్త పాలడుగు ప్రశాంత్, సీనియర్ పెయింటర్ గాదపాక మల్లేష్, గాయల రవి, తుటి పరుశరాములు, గాదెపాక కుమార్ ,గాదెపాక హరీష్, వంగల అశోక్, బండి పల్లి కృష్ణ, గాదపాక ఎల్లేష్, యాటల మహేష్, గాయల సాయి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## 30న గొర్రెల మేకల పెంపకదారుల మహాసభ


**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్**: పాలకుర్తి మండల గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జి ఎం పి ఎస్) జిల్లా మహాసభ ఈనెల 30వ తేదీన జనగాం జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాసభ జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు. మండల అధ్యక్షుడు అధ్యక్షులు బైకాని ఐలేష్ పాలకుర్తి గొర్రెల మేకల పెంపకం దారుల మండల కమిటీ సమావేశం శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశం బైకాని ఐలేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సంఘం జిల్లా గౌరవ



అధ్యక్షులు నకిర్త యాకన్నా, జిల్లా కార్యదర్శి సాదం రమేష్ లు పాల్గొని మాట్లాడుతు గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జిఎంపిఎస్ ) జిల్లా మూడో మహాసభ జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి పంక్షన్ హాల్ లో జరుగుతుంది అని తెలిపారు. మహాసభ కార్యక్రమము నకు సంఘ సభ్యులు ప్రతినిధులు పెద్దఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్, కొంగరి ఐలయ్య, బెల్లి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్ 2025) రెండో విడత నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థులు శనివారం(నవంబర్ 15) నుంచి ఈనెల 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి 3 నుంచి 31వ తేదీ మధ్య ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. 2025లో మొదటి విడత పరీక్షను జూన్‌లో నిర్వహించగా, తాజాగా రెండో ఈ ఏడాది నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. ప్రభుత్వ టీచర్లుగా పని చేస్తున్న వారు ఉద్యోగాల్లో కొనసాగాలంటే టెట్ పాస్ కావడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు సెప్టెంబరు 1వ తేదీన తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారు సైతం ఈసారి టెట్ కు పోటీ పడనున్నారు. టెట్ లో ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండటంతో ఉపాధ్యాయ విద్య పూర్తి చేసిన అభ్యర్థులందరూ తప్పనిసరిగా టెట్ రాసి, అందులో ఉత్తీర్ణత పొందాలి. టెట్ పేపర్ 1కు డి.ఇడి, పేపర్ 2కు బి.ఇడి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు.





# ఉద్యోగాల కల్పనలో సర్కార్ విఫలం

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**పాలకుర్తి వాణి, మెదక్ :** గ్రూప్ వన్ ఉద్యోగాల్లో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. మెదక్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగాల కల్పనా లో ప్రభుత్వం విఫలమైనది, బిఆర్ఎస్ వచ్చాక కొంచెం అభివృద్ధి జరిగింది.. కాంగ్రెస్ ఏమి చేయాలె అని వాపోయారు. హరీష్ బినామీలు వారి కంపెనీలతో సీఎం కు సంబంధాలు ఉన్నాయనీ, తెలంగాణ లో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తుందన్నారు. బిఆర్ఎస్ క్యాడర్ వేలమంది మాతో టచ్ లో ఉన్నారు. రానున్న రోజుల్లో మేమే ప్రధాన ప్రతిపక్షంగా పనిచేస్తాం. బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆస్తులు పెంచుకున్నారు, క్యాడర్ ను పెంచుకోలే అని తెలిపారు. కెసిఆర్ స్పూర్తితోనే ప్రజల కోసం పనిచేస్తానని కవిత తెలిపారు.

# కంట మహేశ్వర స్వామి ఆలయానికి భూమిపూజ

## హాజరైన ఎమ్మెల్యే దొంతి




**పాలకుర్తి వాణి, నర్సంపేట :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంట మహేశ్వర స్వామి దేవాలయానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిమండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్,ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను చల్ల పాపిరెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అఫ్జల్ గౌడ సంఘ నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి



**పాలకుర్తి వాణి, హనుమకొండ:** హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతి నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎస్టి మోర్చా రాష్ట్ర నేత మాలోతు నాను నాయక్ మాట్లాడుతూ.. బిర్సా ముండా ఆదివాసీ సమాజ హక్కుల కోసం పోరాడిన మహావీరుడు. ఆయన ఆశయాలు, ఆయన త్యాగస్ఫూర్తి మనందరికీ శాశ్వత ప్రేరణ. సమాజంలో చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకూ బిర్సా ముండా ఆలోచనలు మనకు మార్గదర్శకంఅని పేర్కొన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంద్ర మధు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు అరణ్య రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాసం కరుణ, డివిజన్ అధ్యక్షులు ఆడేపు రాజు, ఉడుతల మురళి, జితేందర్ రఘుపతి, కస్తూరి నవీన్ ఇతర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



### తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు

# రాహుల్ అభినందనలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ లు ప్రత్యేక సమావేశం అయ్యారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించడం పట్ల రాహుల్ గాంధీ అభినందించారు. ఈ సందర్భంగా కొత్త గా ఎన్నికైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారికి రాహుల్ గాంధీ గారు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి కూడా ఉన్నారు.



# జిల్లా కేంద్రంలో ప్రత్యేక లోక్ అదాలత్

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, జనగాం (కోర్టు ) ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ సమావేశం ఏర్పాటు చేశారు. కక్ష దారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రత్యేక లోక్ అదాలత్ అందరూ ఉపయోగించుకోండి, ఇరుపక్షాలు ఏదో క్షణిక ఆవేశంతో కొట్లాడుకొని ఒకరిపై ఒకరు కేసులు కేసులు పెట్టుకోవటం, ఆస్తి తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, భార్యాభర్తల తగాదాలు, చిన్నచిన్న రాజీ పడ తగాదాలు ఈ ప్రత్యేకత లోకదాలత్లో పరిష్కరించబడతాయి. డిసిపి రాజా మహేంద్ర నాయక్ మాట్లాడుతూ.. ఇరుపక్షలు కొట్లాడుకోకుండా పరిష్కరించుకుంటే మీతో పాటు మీ ఊరు కూడా ప్రశాంతంగా ఉంటుంది అని అన్నారు.

# మావోయిస్టు నేత ఆజాద్ లొంగుబాటు!



పాలకుర్తి వాణి, భద్రాద్రి కొత్తగౌడెం : మావోయిస్టు పార్టీకి సంబంధించి మరో భారీ లొంగుబాటు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అలియాస్ గోపన్న, నేతృత్వంలో భారీగా క్యాడర్ లొంగిపోయే అవకాశం కనిపిస్తుందని వినికిడి. మావోయిస్టు పార్టీకి చెందిన మరో ఇద్దరు కీలక నేతలు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోనున్నట్టు తెలుస్తున్నది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు జిల్లా మోద్దుల గూడెం గ్రామానికి చెందిన డివిజన్ కమిటీ కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అలియాస్ గోపన్నతోపాటు డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్ లొంగిపోనున్నట్టు సమాచారం. వీరితో దాదాపుగా 90% అగ్రనాయకత్వం జనజీవన స్రవంతి లోకి వచ్చినట్టేనని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341